తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
మంగళవారం, సెప్టెంబర్ 30, 2025 | సంపుటి-1 సంచిక-289 పేజీలు- 15
The Largest Readers Local Digital Daily

# స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు

- ఎంసిసి కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి
- ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య


2



## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- స్థానిక సంస్థల ఎన్నికలు కసరత్తు కావాలి
- వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్టేట్ ఎన్నికల కమిషన్
- ఎలెక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రకావర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి
- జిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

2




# అందరి చూపు మెదక్ జడ్పీ పీఠం వైపే!

## ప్రధాన పార్టీలో పెరుగుతున్న అభ్యర్థుల పోటీ



- కాంగ్రెస్‌లో పోటీపడుతున్న మదన్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లోనూ పెరిగిన ఆశావహులు
- రంగంలో పద్మాదేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి
- అధిష్టానాల నిర్ణయంపైనే అవకాశాలు

తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో రాజకీయ సందడి నెలకొంది. మెదక్ జిల్లాలో ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా కొనసాగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లను ఖరారు చేయడమే కాకుండా నోటిఫికేషన్ కూడా జారీ చేయడంతో ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే జిల్లా పరిషత్ పీఠాలను కైవసం చేసుకోవడానికి ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోటీ బాగానే పెరుగుతుంది. అలాగే బీఆర్ఎస్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందడానికి స్థానిక సంస్థల్లో సత్తా చాటడానికి కసరత్తు ప్రారంభించింది. మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాన్ని ఓసీ జనరల్ కేటాయించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఆశావహుల పోటీ తీవ్రంగానే ఉంది. (ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

వివరాలు 3లో







8

# బతుకమ్మ సంబురాలు

- ఈ సాంప్రదాయం తెలంగాణకే దక్కింది
- ఉమ్మడి పాలనలో తెలంగాణ పండగలకు దక్కని ఆదరణ
- సిద్దిపేట కోమటి చెరువుపై సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దంపతులు
- ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ : బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి
- సద్దుల బతుకమ్మ అలంకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



# పూలను పూజించే సంస్కృతి మనది

- సద్దుల బతుకమ్మ అలంకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి


5

## పటాన్ చెరులో సద్దుల బతుకమ్మ

- భారీ సంఖ్యలో హాజరైన మహిళలు
- అలరించిన జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బిత్తిరి సత్తి

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

**–జిలా కలెకర్ పి. ప్రావీణ్య**






**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కలెక్టర్ పి ప్రావీణ్య తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణీ కుముదిని సోమవారం సాయంత్రం అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ పి ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల నిర్వహణకు అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉన్నామని ఎన్నికల కమిషనర్ దృష్టికి తెచ్చారు. ఎం.పీ.టీ.సీ, జెడ్.పీ.టీ.సీ ఎన్నికలతో పాటు, గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సంగారెడ్డి జిల్లా లో 25 జెడ్.పీ.టీ.సీ, 261 ఎం.పీ.టీ.సీ స్థానాలకు రెండు విడతలలో ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. అదేవిధంగా జిల్లాలో మొత్తం 613 గ్రామ పంచాయతీలకు గాను తొలి విడతలో 334 జీ.పీలు , 2872 వార్డులు , రెండవ విడతలో 279 జీ.పీలు ,2498 వార్డులో ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించామని అన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమిస్తూ, వారికి మలివిడత శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉందని, షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిన దృష్ట్యా పకడ్బందీగా అమలయ్యేలా చర్యలు తీసుకున్నామని, ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలతో కట్టుదిట్టమైన నిఘాను కొనసాగిస్తామని అన్నారు. వీ.సీ అనంతరం కలెక్టర్ పి ప్రావీణ్య , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, ఆర్ డిఓలు .ఎంపిడిఓలు తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అంతర్రాష్ట్ర చెక్ పోస్టు వద్ద ఎస్.ఎస్.టీ, ఎఫ్.ఎస్.టీ బృందాలలు గట్టి నిఘా ఏర్పాటుచేయాలని అన్నారు .ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా సమన్వయంతో పనిచేస్తూ, ఎన్నికలను సాఫీగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణ విధులు బాధ్యతతో కూడుకుని ఉన్నందున ఎంతో అప్రమత్తంగా పని చేయాలని, ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని హితవు పలికారు. ఏవైనా సందేహాలు ఉంటే పై స్థాయి అధికారులను సంప్రదించి ముందుగానే నివృత్తి చేసుకోవాలని, ఎన్నికల నిర్వహణలో పొరపాట్లకు ఆస్కారం ఉండకూడదని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అన్నారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామ పంచాయతీల ఎన్నికలు ఒకేసారి జరుగుతున్న దృష్ట్యా, తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఆర్ డిఓలు, ఎంపిడిఓలు తహశీల్దార్ల, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు

- **ఎంసిసి కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి**
- **ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721**
- **జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ నేపథ్యంలో నేటి నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎంసిసి) అమల్లోకి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లలో తగిన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక స్థాయిలో ఎంసిసి అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి ఎన్నికల సామగ్రి, సిబ్బంది, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక ఎన్నికల సమాచారం కోసం తెలుసుకోవడానికి సంగారెడ్డి జిల్లా పరిషత్ లో ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సమాచారం తెలుసుకోవచ్చానని అన్నారు. ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,అదనపు జడ్పీసీఈఓ స్వప్న ,డి పి ఓ సాయిబాబా, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- **వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్టేట్ ఎన్నికల కమిషన్**
- **ఎలెక్షన్ కోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఎన్నికల ప్రకావర్తన నియమావళికి లోబడి విధులు నిర్వహించాలి**
- **జిల్లా పోలీసు అధికారులను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ రావడంతో, ఎన్నికలు సజావుగా జరగడానికి కాలసిన అన్నిరకాల ముందస్తూ ఏర్పాట్లను చేసుకోవాలని వివిధ జిల్లాలకు చెందిన కలెక్టర్స్, ఎస్పీలతో ఎస్టేట్ ఎన్నికల కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులకు పలు సూచనలు చేస్తూ ఎన్నికలు సజావుగా జరగడానికి కావలసిన అన్నిరకాల ముందస్తూ.. ఏర్పాట్లను చేసుకోవాలని, గత ఎన్నికలలో చెడు నడత కలిగిన వారిని సత్:ప్రవర్తన కోరుతూ ముందస్తుగా బౌండ్ ఓవర్ చేయాలని అధికారులకు సూచించడం జరిగింది. యస్.హెచ్.ఒ. లు తమ ఏరియాలో గల పోలింగ్ స్టేషన్స్ మరియు పోలింగ్ లోకేషన్స్ గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి పోలింగ్ స్టేషన్ ను తప్పనిసరిగా సందర్శించి అక్కడి పరిస్థితులను తెలుసుకొని ఉండాలని, పోలింగ్ కేంద్రాలలో ఉండవలసిన కనీస వసతుల గురించి, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. అన్ని శాఖలకు చెందిన అధికారులతో సమన్వయం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేయాలని అన్నారు. రాష్ట్ర సరిహద్దుల నుండి ఎన్నికలను ప్రభావితం చేసే ఏ ఇతరములు అక్రమ రవాణా జరగడానికి విలులేదని, అంతర్ రాష్ట్రా, అంతర్ జిల్లా సరిహద్దు చెక్ పొస్తలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగింది. సోషల్ మీడియా వేదికగా ఎన్నికలను ప్రభావితం చేసే, పార్టీలను గాని, వ్యక్తులను గాని కించపరిచేలా వ్యాకయ్యలు చేసిన, పోస్టులు పెట్టిన సంబంధిత వ్యక్తులపై, గ్రూప్ అడ్మిన్ లపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అధికారులు సిబ్బంది తమ పోలీస్ స్టేషన్ హెడ్ క్వార్టర్స్ లలో ఉండాలని, ఏ చిన్న సంఘంటన జరిగిన త్వరితగతిన స్పందించాలని ఎస్పీ ఆదేశించారు.





# అందరి చూపు మెదక్ జడ్పీ పీఠం వైపే!

## ప్రధాన పార్టీలో పెరుగుతున్న అభ్యర్థుల పోటీ

- **కాంగ్రెస్‌లో పోటీపడుతున్న మదన్‌రెడ్డి, ఎలక్షన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి**
- **బీఆర్ఎస్‌లోనూ పెరిగిన ఆశావహులు**
- **రంగంలో పద్మాదేవేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి**
- **అధిష్టానాల నిర్ణయంపైనే అవకాశాలు**

(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో రాజకీయ సందడి నెలకొంది. మెదక్ జిల్లాలో ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా కొనసాగనున్నాయి. ఇప్పటికే రిజర్వేషన్లను ఖరారు చేయడమే కాకుండా నోటిఫికేషన్ కూడా జారీ చేయడంతో ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ఈ నేపథ్యంలోనే జిల్లా పరిషత్ పీఠాలను కైవసం చేసుకోవడానికి ప్రధాన పార్టీలు పోటీ పడుతున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోటీ బాగానే పెరుగుతుంది. అలాగే బీఆర్ఎస్ తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందడానికి స్థానిక సంస్థల్లో సత్తా చాటడానికి కసరత్తు ప్రారంభించింది. మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ స్థానాన్ని ఓసీ జనరల్ కేటాయించడంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలో ఆశావహుల పోటీ తీవ్రంగానే ఉంది.

### కాంగ్రెస్ లో పెరుగుతున్న పోటీ...

మెదక్ జిల్లా పరిషత్ చైర్మన్ స్థానం ఓసి జనరల్ కావడంతో ప్రధాన పార్టీల నుండి పోటీ బాగా పెరిగింది. అధికార పార్టీ కాంగ్రెస్ నుండి నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు మనోహరాబాద్ మండలానికి చెందిన మహిపాల్‌రెడ్డి, గజ్వేల్ నియోజకవర్గం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం నుండి ఎలక్షన్‌రెడ్డి తీవ్రస్థాయిలో పోటీ పడనున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి అవకాశం ఇస్తుందో మల్లగుల్లాలు పడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి మదన్‌రెడ్డి జడ్పీ చైర్మన్ టికెట్టును ఆశిస్తున్నారు. నర్సాపూర్ నియోజకవర్గం నుండి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఈయన గత లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ మదన్‌రెడ్డికి ఎలాంటి పదవులు ఇవ్వలేదు. దీంతో రానున్న జడ్పీ ఎన్నికల్లో చైర్మన్‌గా పోటీ చేస్తారని ప్రచారం సాగింది. ఇందుకు ఆయన వర్గీయులు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ నుంచి మదన్‌రెడ్డి పోటీలో ఉండనున్నారని తీవ్ర ప్రచారం సాగుతోంది.

### రంగంలో ఎలక్షన్‌రెడ్డి...

ఇదే సమయంలో తూప్రాన్ మండలానికి చెందిన ఎలక్షన్‌రెడ్డి సైతం రంగంలోకి దిగారు. తెలంగాణ ఉద్యమకారునిగా 1969లో జైలుకు సైతం వెళ్ళిన ఎలక్షన్‌రెడ్డి రాజకీయంగా అపార అనుభవాన్ని పొందారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేల గెలుపుకు విశేష కృషి చేసిన ఎలక్షన్‌రెడ్డి పీఆర్‌పీ నుండి పోటీ చేసి ఓటమి చెందారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకునిగా ఉన్న ఆయన మలిదశ తెలంగాణ ఉద్యమంలో పాలుపంచుకొని బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలు కీలక పదవులను పొందారు. డీసీసీబీ చైర్మన్‌గా ఉమ్మడి జిల్లాలో సేవలందించారు. అంతేగాకుండా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్‌గా కూడా పనిచేశారు. సమితి అధ్యక్షుని నుంచి రాష్ట్ర స్థాయి పదవులను చేపట్టిన ఎలక్షన్‌రెడ్డికి ఉమ్మడి జిల్లాలో మంచి గుర్తింపు ఉంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత గజ్వేల్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారు. సౌమ్యుడుగా, అజాతశత్రువుగా పేరుగడించిన ఎలక్షన్‌రెడ్డి ఈసారి జరిగే మెదక్ జడ్పీ చైర్మన్ రేసులో ఉన్నట్లు సమాచారం. సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్‌గౌడ్ ఆదేశిస్తే పోటీ చేయనున్నట్లు ఆయన వర్గీయులు తెలుపుతున్నారు.

### మైనంపల్లి అండదండలతో మహిపాల్‌రెడ్డి...

కాంగ్రెస్ పార్టీ నుండే మనోహరాబాద్ మండలానికి చెందిన మహిపాల్‌రెడ్డి సైతం జడ్పీ చైర్మన్ రేసులో ఉండనున్నట్లు ప్రచారం సాగుతోంది. మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లి హన్మంతరావుకు సన్నిహితుడుగా ఉన్న మహిపాల్‌రెడ్డికి ఆయన మద్దతు పూర్తి స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మహిపాల్‌రెడ్డికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి దాదాపు ఖరారైనప్పటికీ చివరి నిమిషంలో పెండింగ్ పడింది. అయితే మహిపాల్‌రెడ్డిని జడ్పీ చైర్మన్‌గా పోటీ చేయించేందుకు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. మైనంపల్లి స్వచ్ఛంద సంస్థ పేరుమీద పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న మహిపాల్‌రెడ్డి అధిష్టానం అవకాశం కల్పిస్తే పోటీ చేయనున్నట్లు ఆయన వర్గీయులు చెబుతున్నారు.

### బీఆర్ఎస్‌లోనూ త్రిముఖ పోటీ...

ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్‌లో సైతం జడ్పీ చైర్మన్ కోసం తీవ్రస్థాయిలో పోటీ నెలకొందని తెలుస్తోంది. అయితే అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు ఆశీస్సులు ఎవరికి దక్కుతాయో తెలియడం లేదు. ఈ పార్టీ నుండి ప్రధానంగా మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పేరు ప్రధానంగా వినిపిస్తున్నప్పటికీ నిజాంపేట మండలానికి చెందిన సీనియర్ నాయకుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేరు వినిపిస్తోంది. మరోవైపు పార్టీ అధినేత కేసీఆర్‌కు సన్నిహితుడుగా ఉన్న మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి పేరు సైతం వినిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా, పార్టీ జిల్లా అధ్యక్షురాలిగా, ఉద్యమకారిణిగా మంచి గుర్తింపు ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి చెక్ పెట్టేందుకు పద్మాదేవేందర్‌రెడ్డి రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది.

### బరిలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి ?

ఇదే సమయంలో కంఠారెడ్డి తిరుపతిరెడ్డి పేరు సైతం చైర్మన్ రేసులో వినిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీలో జిల్లా అధ్యక్షునిగా పనిచేయడమే కాకుండా అంగ, ధనబలం కలిగిన కంఠారెడ్డి తిరుపతిరెడ్డికి జిల్లా వ్యాప్తంగా మంచి రాజకీయ సత్సంబంధాలు ఉన్నాయి. అన్ని పార్టీల నేతలతో సన్నిహితంగా ఉండే తిరుపతిరెడ్డి అధిష్టానం అదేశిస్తే పోటీలో ఉండేందుకు సిద్ధమవుతున్నారు. మెదక్ నియోజకవర్గంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా గ్రామాల ప్రజలతో, కార్యకర్తలతో నిత్యం అందుబాటులో ఉండే నేతగా, ఆపదలో ఆదుకునే వ్యక్తిగా గుర్తింపు పొందారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కంఠారెడ్డికి పార్టీ జిల్లా అధ్యక్ష పదవి అప్పగిస్తారని భావించినప్పటికీ నెరవేరలేదు. ప్రస్తుతం జడ్పీ చైర్మన్ పదవికి కంఠారెడ్డి పేరును అధిష్టానం సైతం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### కేసీఆర్ సన్నిహితుడు శేరి సుభాష్‌రెడ్డి సైతం...

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు అత్యంత సన్నిహితునిగా ఉంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో మైనింగ్ కార్పోరేషన్ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా పనిచేసిన అనుభవం ఉంది. బీఆర్ఎస్‌లో కీలకమైన వ్యక్తిగా గుర్తింపు పొందారు. అంతేగాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పార్టీల నేతలతో అనునిత్యం సత్సంబంధాలు కొనసాగించడం సుభాష్‌రెడ్డికి అలవాటు. ప్రస్తుతం ఆయన గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జిగా కొనసాగుతూ పార్టీ కార్యకలాపాలు చూస్తున్నారు. అక్కడే మకాం పెట్టి కార్యకర్తలతో, నాయకులను అనుసంధానం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జడ్పీ చైర్మన్ రేసులో సుభాష్‌రెడ్డి సైతం ఉండనున్నట్లు సంకేతాలు అందుతున్నాయి. బీఆర్ఎస్‌లో ముగ్గురు నేతలు పోటాపోటీగా చైర్మన్ పదవికి పోటీ పడనున్నట్లు స్పష్టమవుతోంది. మరి అధిష్టానం, కేసీఆర్ ఆశీస్సులు ఎవరిపై ఉంటాయో వేచిచూడాల్సిందే.

# సిరి ఆధ్యాత్మికం

# శ్రీ దేవి శరన్నవ రాత్రుల ప్రత్యేకం



## సిద్ధిదాత్రి

**సిద్ధ గంధర్వ యక్షాద్యైః;**
**అసురైరమరైరపి।**
**సేవ్యమానా సదా భూయాత్;**
**సిద్ధిదా సిద్ధిదాయినీ ॥**

దుర్గామాత యొక్క తొమ్మిదవ శక్తి స్వరూపము సిద్ధిధాత్రి. ఈమె సర్వవిధ సిద్ధులను ప్రసాదిస్తుంది. మార్కండేయ పురాణమున అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశిత్వము, వశిత్వము అని సిద్ధులు అష్ట (8) విధములుగా పేర్కొనబడినవి. బ్రహ్మవైవర్త పురాణమున శ్రీకృష్ణ జన్మఖండము నందు సిద్ధులు అష్టాదశ (18) విధములుగా తెలుపబడినవి.

వాటి పేర్లు: 1) అణిమ, 2) లఘిమ, 3) ప్రాప్తి, 4) ప్రాకామ్యము, 5) మహిమ, 6) ఈశిత్వము, వశిత్వము, 7) సర్వకామానసాయిత, 8) సర్వజ్ఞత్వము, 9) దూరశ్రవణము, 10) పరకాయప్రవేశము, 11) వాక్సిద్ధి, 12) కల్పవృక్షత్వము, 13) సృష్టి, 14) సంహారకరణ సామర్థ్యము, 15) అమరత్వము, 16) సర్వన్యాయకత్వము, 17) భావన, 18) సిద్ధి.

సిద్ధిధాత్రి మాత భక్తులకును సాధకులకును ఈ సిద్ధులను అన్నింటిని ప్రసాదిస్తుంది. పరమేశ్వరుడు ఈ సర్వసిద్ధులను దేవీ కృప వలననే పొందేనని దేవీపురాణమున పేర్కొనబడింది. ఈమె పరమశివునిపై దయ తలిచి ఆయన శరీరమున అర్థ భాగమై నిలిచినది. కనుక ఆయన అర్ధనారీశ్వరుడు గా వాసిగాంచెను. సిద్ధిదాత్రీ దేవి చతుర్భుజ. సింహవాహన. ఈమె కమలముపై ఆసీనురాలై ఉంటుంది. ఈమె కుడివైపున ఒక చేతిలో చక్రము మరొక చేతిలో గద ధరిస్తుంది. ఎడమవైపున ఒక చేతిలో శంఖమును, మరియొక చేతిలో కమలమును ధరిస్తుంది. నవరాత్రి మహోత్సవాలలో 9వ రోజున ఉపాస్య దేవత ఈమెయే. ఈ దినమున శాస్త్రీయ విధివిధానములతో సంపూర్ణ నిష్ఠతో ఈమెను ఆరాధించు వారికి సకల సిద్ధులను కరతా లామలకములు సృష్టి యందు ఈమెకు అగమ్యమైనది ఏదియును లేదు. ఈమె కృప చే ఉపాసనకు ఈ బ్రహ్మాండమునే జయించు సామర్థ్యము లభిస్తుంది.

## ఓం శ్రీ మాత్రే నమః

### నవదుర్గాస్తుతి శ్లోకం

ప్రథమం శైలపుత్రీ చ
ద్వితీయం బ్రహ్మచారిణీ।
తృతీయం చంద్రఘంటేతి
కూష్మాండేతి చతురకమ్॥
పంచమం స్కందమాతేతి
షష్ఠం కాత్యాయనీతి చ।
సప్తమం కాలరాత్రీతి
మహాగౌరీతి చాష్టమమ్॥
నవమం సిద్ధిదాత్రీచ
నవదుర్గాః ప్రకీర్తితాః।
ఉక్తాన్యేతాని నామాని
బ్రహ్మణైవ మహాత్మనా॥

### దేవి దశనామ స్తోత్రం

గంగా భవానీ గాయత్రీ;
కాళీ లక్ష్మీ సరస్వతీ।
రాజరాజేశ్వరీ బాలా;
శ్యామలా లలితా దశ॥

### దుర్గా దేవి స్తోత్రం

నమస్తే శరణ్యే శివే సానుకంపే
నమస్తే జగద్వ్యాపికే విశ్వరూపే
నమస్తే జగద్వంద్య పాదారవిందే
నమస్తే జగత్తారిణి త్రాహి దుర్గే

ఈమె కృపకు పాత్రులగు వారికి సర్వసుఖములను అనుభవించుటయే కాక మోక్షమును సైతం పొందెదరని దేవి పురాణము తెలుపుచున్నది. సిద్ధి ధాత్రి కృప వలన ఆమె అనుగ్రహము పొందుటకు నిరంతరము కృషి చేయుట అందరికీ ముఖ్య కర్తవ్యము ఆమెను ఆరాధించుటలో ప్రతి వ్యక్తి యు ముందుండ వలెను ఆమె దయా ప్రభావమున అతడు అనంతమైన దుఃఖ సంసారం నుండి బయటపడి మోక్షమును పొందగలడు.

నవదుర్గలలో సిద్ధి ధాత్రి అవతారము చివరిది మొదటి ఎనిమిది దినములలో క్రమముగా దుర్గాదేవి యొక్క ఎనిమిది అవతారములను విద్యుక్తముగా నిష్టతో ఆరాధిస్తూ తొమ్మిదవ రోజున ఉపాసకుడు ఈ సిద్ధి ధాత్రి ఆరాధనలో నిమగ్నుడు కావలెను ఈ దేవుని ఉపాశించుట ముగియగానే భక్తుల యొక్క సాధకుల యొక్క లౌకిక పారాలౌకిక మనోరధములన్నియును సఫలములగును సిద్ధి ధాత్రి మాత కృపకు పాత్రుడైన భక్తులకు కోరికలేవి ఇక మిగిలి ఉండవు ఇటువంటి భక్తుడు అన్ని విధములైన సామ్సారిక వాంఛలకును అవసరములకును ఆసక్తులకును అతీతుడవును అతడు మానసికముగా భగవతీ దేవి దివ్యలోకముల యందు విహరించును ఆ దేవి కృపా సార అమృతమును నిరంతరము గ్రోలును విషయ భోగ విరత్తుడవును అటువంటి వానికి భగవతీ దేవి సన్నిద్యమే సర్వస్వము అగును ఈ పరమపదమును దిన విమట అతనికి ఇతరములైన ప్రాపంచిక వస్తువుల అవసరము ఎంత మాత్రము ఉండదు దుర్గామాత చరణ సన్నిధిని చేరుటకు మనము నిరంతరము నియమనిష్ఠలతో ఆమెను ఉపాసించుటయే కర్తవ్యము భగవతీమాత యొక్క స్మరణ జ్ఞాన పుజాదికముల ప్రభావమున ఈ సంసారము నిస్సారమని మనకు బోధపడును మహత్యమున నిజమైన పరమానందదాయకమైన అమృత పదము మనకు ప్రాప్తించును.




దుర్గామాత యొక్క తొమ్మిదవ శక్తి స్వరూపము సిద్ధిధాత్రి. ఈమె సర్వవిధ సిద్ధులను ప్రసాదిస్తుంది. మార్కండేయ పురాణమున అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్యము, ఈశిత్వము, వశిత్వము అని సిద్ధులు అష్ట (8) విధములుగా పేర్కొనబడినవి. బ్రహ్మవైవర్త పురాణమున శ్రీకృష్ణ జన్మఖండము నందు సిద్ధులు అష్టాదశ (18) విధములుగా తెలుపబడినవి. సిద్ధిధాత్రి మాత భక్తులకును సాధకులకును ఈ సిద్ధులను అన్నింటిని ప్రసాదిస్తుంది. పరమేశ్వరుడు ఈ సర్వసిద్ధులను దేవీ కృప వలననే పొందేనని దేవీపురాణమున పేర్కొనబడింది. ఈమె పరమశివునిపై దయ తలిచి ఆయన శరీరమున అర్థ భాగమై నిలిచినది. కనుక ఆయన అర్ధనారీశ్వరుడు గా వాసిగాంచెను. సిద్ధిదాత్రీ దేవి చతుర్భుజ. సింహవాహన. ఈమె కమలముపై ఆసీనురాలై ఉంటుంది. ఈమె కుడివైపున ఒక చేతిలో చక్రము మరొక చేతిలో గద ధరిస్తుంది. ఎడమవైపున ఒక చేతిలో శంఖమును, మరియొక చేతిలో కమలమును ధరిస్తుంది. నవరాత్రి మహోత్సవాలలో 9వ రోజున ఉపాస్య దేవత ఈమెయే. ఈ దినమున శాస్త్రీయ విధివిధానములతో సంపూర్ణ నిష్ఠతో ఈమెను ఆరాధించు వారికి సకల సిద్ధులను కరతా లామలకములు సృష్టి యందు ఈమెకు అగమ్యమైనది ఏదియును లేదు. ఈమె కృప చే ఉపాసనకు ఈ బ్రహ్మాండమునే జయించు సామర్థ్యము లభిస్తుంది. ఈమె కృపకు పాత్రులగు వారికి సర్వసుఖములను అనుభవించుటయే కాక మోక్షమును సైతం పొందెదరని దేవి పురాణము తెలుపుచున్నది.



"సాహిత్య కళా విభూషణ్"
**చౌడూరి నరసింహారావు**
ప్రవచన కర్త, ఆధ్యాత్మిక విశ్లేషకులు

# ఆడపడుచుల ఆత్మగౌరవం బతుకమ్మ

- **మెదక్ జిల్లా ప్రజలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు**
- **బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మ దేవేందర్ రెడ్డి**

<

**మెదక్, సెప్టెంబర్,29(సిరిన్యూస్)** సద్దుల బతుకమ్మ సందర్భంగా జిల్లా ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మా దేవేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు.పూలను దేవతగా కొలిచే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమన్నారు.తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మతో పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ,తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. చెట్టును,పుట్టను, పూలను, ప్రకృతిని ప్రేమించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతం అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు బతుకమ్మ పండుగను అధికారికంగా,ఏటా బతుకమ్మ కానుకగా ఆడపడుచులకు చీరెలు పంపిణీ చేశారని గుర్తుచేశారు. ఈ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.





# బతుకమ్మ సంబురాలు

- **సద్దుల బతుకమ్మ అలంకరించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి**

**శివంపేట్ సెప్టెంబర్ 29 ( సిరి న్యూస్)** శివంపేట మండలంలో వివిధ గ్రామాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు జరిగాయి. అందులో భాగంగా శివంపేట గ్రామంలో సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆడపడుచులు అన్నారు.సోమవారం సద్దుల బతుకమ్మ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి శివ్వంపేట మండలంలోని స్వగ్రామమైన గోమారంలో బతుకమ్మను అలంకరించారు. ప్రతీ సంవత్సరంలాగే బతుకమ్మ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఈ ఏడాది కూడా తన కుటుంబ సభ్యులందరితో కలిసి తీరొక్క పువ్వులతో బతుకమ్మను అలంకరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాన్ని ప్రతిబింబించే బతుకమ్మ పండుగను భక్తి భావంతో జరుపుకుంటూ, మహిళల ఐక్యతను ప్రతిబింబించే ఈ వేడుకలను జరుపుకోవడం సంతోషంగా ఉంటుందని అన్నారు. బతుకమ్మ పండుగ ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు. నియోజకవర్గ,మండల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో సద్దుల బతుకమ్మ సంబరాలు

- భారీ సంఖ్యలో హాజరైన మహిళలు
- సాకి చెరువు కట్టపైన వెల్లివిరిసిన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు..
- అలరించిన జానపద గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బిత్తిరి సత్తి
- విజేతలకు నగదు బహుమతులు, పట్టు చీరల పంపిణీ చేసిన గూడెం
- పటాన్చెరు ప్రజలకు ఎల్లప్పటికీ రుణపడి ఉంటాం
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి









**పటాన్ చెరు సెప్టెంబర్ 29, (సిరి న్యూస్):** సద్దుల బతుకమ్మ సంబరాలు పటాన్ చెరు లో అంబరాన్ని అంటాయి. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో పటాన్ చెరు పట్టణం లోని సాకి చెరువు కట్టపై సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సద్దుల బతుకమ్మ సంబరాల్లో వేలాదిమంది మహిళలు తమ బతుకమ్మలతో హాజరయ్యారు. ప్రముఖ జానపద, సంగీత గాయకుల ఆధ్వర్యంలోని బృంద సభ్యులు ఆలపించిన బతుకమ్మ గీతాలకు అనుగుణంగా మహిళలు బతుకమ్మ ఆడారు. బిత్తిరి సత్తి హాస్యం అందరినీ అలరించింది. సాయంత్రం ఐదు గంటల ప్రారంభమైన సంబరాలు రాత్రి 11 గంటల వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... .ప్రపంచంలో ప్రకృతిని ప్రేమిస్తూ... పూలను పూజించే అరుదైన పండుగ బతుకమ్మ పండుగ అన్నారు. పటాన్ చెరు నియోజకవర్గం నుండి వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించడంలో పటాన్ చెరు పట్టణ ప్రజల సహకారం, మద్దతు అత్యంత కీలకమన్నారు. పటాన్ చెరు ప్రజలకు జీవితాంతం తమ కుటుంబం రుణపడి ఉంటుందని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరి ఆనందంలో పాలు పంచుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఉత్తమ బతుకమ్మల కు నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి కి 20 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి కి 15 వేల రూపాయలు, తృతీయ బహుమతి 10 వేల రూపాయలును విజేతలకు అందించారు. 10 మంది మహిళలకు పట్టు చీరలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, ఆయన శ్రీమతి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డిలు కుమార్తె, కోడలు, మనుమరాల్లు మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి అందరినీ ఉత్సాహపరిచారు. పటాన్ చెరు డిఎస్పి ప్రభాకర్ ఆధ్వర్యంలో సిఐలు వినాయక రెడ్డి, లాలూ నాయక్ లు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పుర ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# విడుతల వారీగా స్థానిక సంస్థల ఎన్నికలు



- **వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని**

<


**మెదక్ ప్రతినిది:సెప్టెంబర్ 29(సిరి న్యూస్)** రాష్ట్రంలో రెండు దఫాలుగా ఎంపిటిసి, జడ్పిటిసి, 3 దఫాలుగా సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల నియమావళి అమలుపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, జిల్లా కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అనుసరిస్తూ రాజకీయ పార్టీల ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ లను తొలగించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో ఎన్నికల నిర్వహించడానికి అన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఎన్నికలు నిర్వహణపై పిఓలు, ఏపిఓ లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టి,వివిఎస్టీ, ఎంసిసి టీములను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎంపిటిసి, జడ్పిటిసి, వార్డు సభ్యులు, సర్పంచి ఎన్నికలు నిర్వహణకు సిబ్బందికి బాధ్యతలు అప్పగించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మరమ్మత్తు చేయించాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి ఉండాలని కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మద్యం, డబ్బు లేదా బహుమతుల తదితర కార్యక్రమాలు ద్వారా ఓటర్లను ప్రలోభ పెట్టే ప్రయత్నాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఏర్పాట్లను వేగవంతం చేయడంతో పాటు, అవసరమైన సిబ్బంది, భద్రతా బలగాల సమన్వయం, ఐటీ ఆధారిత పర్యవేక్షణ చర్యలను మరింత బలోపేతం చేయాలని సూచించారు.అంతర్ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న జిల్లాలలో బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభ పెట్టే అంశాలపై నిఘా పెంచాలని పర్యవేక్షణకు, ఫ్లైయింగ్ స్కాడ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ఎంపిడిఓలకు, తహసీల్దార్ లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. నామినేషన్లు, కౌంటింగ్ ప్రక్రియపై సిబ్బందికి అవగాహన కల్పించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన నేపథ్యంలో తక్షణమే జిల్లాలో (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయడానికి నోడల్ అధికారులు పటిష్టంగా అమలుకు పటిష్ఠ పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. గోడలపై రాజకీయ వ్రాతలు, ఫ్లెక్సీలు వంటివి తొలగించాలని నియమావళి ఉల్లంఘన జరిగితే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిగేలా పకడ్బందీ ఏర్పాట్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు అదనపు కలెక్టర్ నగేష్ జెడ్పి సీఈఓ ఎల్లయ్య, అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, మెదక్ ఆర్డిఓ రమాదేవి, నోడల్ అధికారులు, ఎంపిడిఓ లు తదితరులు పాల్గొన్నారు.



# కావాల్సిన అర్హతలేంటి?






మెదక్ రూరల్, సెప్టెంబర్ 29, (సిరి న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. రాష్ట్రవ్యాప్తంగా రెండు విడతల్లో జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు, మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ, జెడ్పీ చైర్మన్ల రిజర్వేషన్లు సైతం ప్రభుత్వం ఖరారు చేసింది. అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు పేర్కొంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఎంపీటీసీ, జడ్పీటీసీగా పోటీ చేయాలంటే అర్హతలు ఏంటి..? అనే విషయాలు తెలుసుకుందాం..!

**మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గానికి ఎంపీటీసీ గా పోటీ చేసే అభ్యర్థికి ఉండాల్సిన అర్హతలు ఇవే...!**

ఎంపీటీసీ గా పోటీ చేసే అభ్యర్థులు ఆ మండలంలో ఓటరుగా నమోదై ఉండాలి. మండలంలో ఎక్కడి నుండైనా రిజర్వేషన్‌ను బట్టి పోటీ చేయవచ్చు. అభ్యర్థుల నామినేషన్ సమయంలో నేర చరిత్ర, అప్పులు, విద్యార్హతల వివరాలకు సంబంధించిన స్వీయ ప్రకటన అందజేయాలి.

జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం జడ్పీటీసీ మెంబర్‌గా పోటీచేసేందుకు నామినేషన్ వేయాలంటే, ఆ జిల్లా పరిధిలో ఓటరుగా నమోదై ఉండాలి. జిల్లాలో ఎక్కడి నుండైనా పోటీ చేయవచ్చు, రిజర్వేషన్‌ను అనుసరించి పోటీచేయాలి.

ఎంపీటీసీ, జడ్పీటీసీ మెంబర్‌గా పోటీ చేయాలంటే అభ్యర్థులకు కనీస వయస్సు 21 సంత్సరాలు నిండి ఉండాలి. గ్రామ సేవకులు, రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు, డైరెక్టర్లు పోటీ చేయడానికి అనర్హులు.

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వివరాలు ఇవే..!**

* అక్టోబర్ 9న స్థానిక ఎన్నికల నోటిఫికేషన్
* రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
* మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికలు
* 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు
* అక్టోబర్ 23, 27న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు
* అక్టోబర్ 31, నవంబర్ 4, 8 తేదీల్లో పంచాయతీ ఎన్నికలు
* పోలింగ్ రోజునే పంచాయతీ ఎన్నికల ఫలితాలు
* నవంబర్ 11న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు

ఎంపీటీసీ, జడ్పీటీసీ మెంబర్‌గా పోటీ చేయాలంటే అభ్యర్థుల అర్హతలకు సంబంధించిన పూర్తివివరాలు అక్టోబర్ 9న వెలువడనున్న స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌లో పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

# తెలంగాణ బతుకమ్మకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

- ప్రకృతిని పూజించే పండగ.. బతుకమ్మ పండగ
- శ్రీ విజయ దుర్గ సమేత సంతాన మల్లికార్జున దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన హరీష్ రావు



**గజ్వేల్, సెప్టెంబర్ 29(సిరి న్యూస్)** ప్రపంచంలోనే తెలంగాణ బతుకమ్మకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఈ పువ్వులను పూజించే పండుగను మనం జరుపుకోవడం ఎంతో అదృష్టంగా భావించాలని మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. జిల్లాలోని కొండపాక మండలం మర్పడ్గ గ్రామంలో సోమవారం శ్రీ విజయ దుర్గా సమేత సంతాన మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ వెనుక సైన్స్ ఉందని, చెరువులోనికి కొత్తగా వచ్చిన వర్షపు నీటిలో కీటకాలు ఉండటం వలన వాటిని శుభ్రం చేయడానికి మనం తంగేడు, గునుగు పువ్వులను నీటిలో వేయడం వల్ల నీళ్ళు పరిశుభ్రమవుతాయని, పూర్వం మన పెద్దలు ఎంత గొప్పగా ఆలోచించారో ఈ పండుగ చూస్తే అర్థమవుతుందన్నారు. పువ్వులను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణలోనే మాత్రమే ఉందని, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ఎప్పుడు ప్రారంభమైందో అప్పుడు ఈ బతుకమ్మకు గొప్ప గుర్తింపు వచ్చి బతుకమ్మని రాష్ట్ర పండుగగా జరుపుకోవడం జరిగిందన్నారు. ఈ పండగ అందరి జీవితాల్లో వెలుగును ప్రసాదించాలని, అందరికి సుఖసంతోషాలు ఆయురారోగ్యాలు కలిగించాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని కోరారు.













## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

- దుర్గా దేవి అమ్మవార్లను దర్శించుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

దసరా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్దిపేట రూరల్ మండలం సీతారాం పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అమ్మవారిని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు దర్శించుకొని పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా అమ్మవారి ఏర్పాటుకు శాశ్వత షెడ్ నిర్మాణం కొరకు ఆర్థిక సహాయాన్ని అందించారు.. అదేవిదంగా మండలం లోని పుల్లూరు బండ చెర్ల పల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన అమ్మవార్లను దర్శించుకున్నారు.. ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు...







# పూలను పూజించే పండగ
# బతుకమ్మ

- ఈ సాంప్రదాయం తెలంగాణకే దక్కింది
- ఉమ్మడి పాలనలో తెలంగాణ పండగలకు దక్కని ఆదరణ
- సిద్దిపేట కోమటి చెరువుపై సద్దుల బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు దంపతులు

కోమటి చెరువు కట్ట పై హరీష్ రావు పై మహిళలు అడుగ డుగునా అభిమానం చాటుకున్నారు. అక్కా చెల్లెళ్లు హరీష్ అన్న అంటూ ఆత్మీయంగ దగ్గరికి వచ్చి సెల్ఫీ తీసుకున్నారు. కోమటి చెరువు తిరుగుతున్నంత సేపు హరీష్ రావు చుట్టూ సెల్ఫీ లతో హంగామ చేసారు. ఒక్క సారి కోమటి చెరువు కట్ట అంత సెల్ఫీ జోష్ గా మారింది.

**సెల్ఫీ జోష్..**











సిద్దిపేట, ప్రతినిధి సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) పువ్వులను పూజించే అరుదైన పండగ బతుకమ్మ పండగ అని, ఈ సంస్కృతి సంప్రదాయం కేవలం తెలంగాణ రాష్ట్రానికి దక్కుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. సద్దుల బతుకమ్మ పండగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కోమటి చెరువుపై ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన సతీమణి శ్రీనీతతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా జరుగుతోందని,దేశ విదేశాల్లో సైతం ఎంతో గొప్పగా ఈ పండుగను జరుపుకుంటున్నారని, ప్రకృతిని, పుష్పాలను ప్రేమించే గొప్ప పండగ బతుకమ్మ పండుగ అన్నారు.కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమం ప్రారంభమైన తర్వాత బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి లభించిందని, ఈ పండుగకు సైన్స్ కూడా ఉందని,ముఖ్యంగా వర్షాకాలంలో చెరువుల్లోకి కొత్త నీరు వచ్చినప్పుడు ఆ నీటిని శుద్ధిపరచడానికి తంగేడు పువ్వు, గునుగు పువ్వు వంటి వివిధ రకాల పువ్వులు వేసినప్పుడు చెరువు శుభ్రం అవుతుందన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగను రాష్ట్ర అధికారిక పండుగగా జరిపారని,ఉమ్మడి పాలనలో మన పండుగలకు గుర్తింపు, ఆదరణ దొరకలేదన్నారు. అమెరికా అయినా, లండన్ అయినా, దుబాయ్ అయినా ఎక్కడైనా కావచ్చు.. అన్ని దేశాల్లో మన పండుగ గొప్పతనాన్ని తెలిసేలా తెలంగాణ ఆడపడుచులు తెలియజేశారన్నారు. అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు కోమటి చెరువు మినీ ట్యాంక్ బండ్, నెక్లెస్ రోడ్లలో హరీష్ రావు కలియ తిరుగుతూ ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రజలు ఆయనతో సెల్ఫీలు దిగడానికి ఎంతో ఉత్సాహం చూపారు. ఈ సందర్భంగా హరీష్ రావు కుటుంబ సమేతంగా వాటర్ బోటులో షికారు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్భంగా కొమటి చెరువు పై కి సద్దులు తింటున్న వారు హరీష్ అన్న అంటూ పిలిచారు. ఆత్మీయంగా పలకరించారు. సద్దులు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.. కోమటి చెరువు అంత కలియ తిరుగుతు ప్రజలతో అక్క చెల్లెల్లతో ఆత్మీయంగా పల్కరించారు. సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని మాజీ మంత్రి హరీష్ రావు సతీమణి శ్రీనిత తోటి మహిళలతో కలిసి బతుకమ్మ ఆడి, బతుకమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు.



# స్థానిక ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు



- జిల్లాలో ఎన్నికల నియమావళి అమలు
- గూగుల్ మీట్ లో జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్

**మెదక్ ప్రతినిధి: సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** స్థానిక సంస్థల ఎన్నికలపై జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సోమవారం అధికారులకు గూగుల్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ, గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్, ప్రభుత్వ ఆదేశాలు నిబంధనల ప్రకారం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు, జిల్లాలో ఎంపీటీసీ (190), జడ్పిటిసి(21) స్థానాలకు ఎన్నికల నిర్వహణ నిమిత్తం జెడ్పిటిసి ఎన్నికల నిర్వహణ కోసం ఆర్వోలు (26)లకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపీటీసీ(190 )ఎన్నికల కోసం 91మంది ఆర్వోలను,91 మంది విఆర్వోలకు శిక్షణ పూర్తి చేసినట్లు తెలిపారు. ఎంపిటిసి ,జడ్పిటిసి పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుచేసి 1052ప్రభుత్వ గెజిట్ ప్రకారం రెండు దఫాలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 492 గ్రామపంచాయతీలకు,4220 పంచాయతీ వార్డులకు, సంబంధించిన సర్పంచ్ ఎన్నికలు జిల్లాలో మూడు దఫాలుగా నిర్వహించనున్నట్లు అందుకోసం 138 మంది ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు 138 మందిని నియమించి, పోలింగ్ కేంద్రాలు 4220 ద్వారా ఎన్నికలు నిర్వహించడం కోసం సిద్ధంగా ఉన్నామని, ఎన్నికల నియమావళి అనుసరించి జిల్లా స్థాయి అధికారులు అందరిని నోడల్ అధికారులుగా నియమించి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఎన్నికల నియమావళి పక్కగా అమలు చేయడం జరుగుతుందని అధికారులకు సూచించారు.ఈ గూగుల్ మీట్ లోజిల్లా అధికారులు పాల్గొన్నారు



## స్థానిక ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు అయిన ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలకు పగడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కౌడిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్ ,కౌంటింగ్ హాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో స్థానిక సంస్థలైన ఎంపీటీసీ ,జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యులఎన్నికలకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇచ్చిందని, నేటి నుంచి జిల్లాలో పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమల్లో ఉంటుందన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లో సరైన వసతులు కల్పించాలన్నారు. అధికారులను మహాత్మ జ్యోతిబా పాఠశాలలో ఉన్న గదులు, సెక్యూరిటీ, మౌలిక వసతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్ , ఎంపీవో లాలీముల్ల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంచర్ పనులు ఆపకపోతే గుడిసెలు వేస్తాం

- పొట్టిపల్లి మహిళల ఆందోళన

**ఝరాసంగం సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించే వ్యవసాయ పొలంలో వెంచర్ పనులు ఆపకపోతే ఇక్కడే గుడిసెలు వేస్తామని ఝరాసంగం మండల పరిధిలోని పొట్టిపల్లి గ్రామానికి చెందిన మహిళలు సోమవారం వెంచర్ సైట్లో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం మా పెద్దలకు మాయ మాటలు చెప్పి కుటుంబ సభ్యులకు తెలియ కుండానే తక్కువ ధరకు భూములు కొని ఇక్కడ ఉపాధి కల్పిస్తామని నమ్మ బలికారన్నారు. ఇప్పడి వరకు భూములు అమ్మిన రైతులు ఇదే పొలాల్లో పనులు చేస్తూ ఉపాధి పొందే వారని ఇక మీదట ఈ పొలాల్లో వెంచర్ వేస్తే ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వారు వాపోయారు. ఇప్పటికైనా వెంచర్ పనులు ఆపాలని లేని పక్షంలో ఇక్కడే బైఠాయిస్తామని హెచ్చరించారు. అనంతరం స్థానిక డిప్యూటీ తహసీల్దార్ కరుణాకరావుకు వినతి పత్రం అందజేశారు. ఆందోళనలో సుధాకర్, మహెందర్, మొగులమ్మ, పుష్పమ్మ, విజయ్కుమార్, కిష్టమ్మ, బక్కమ్మ, సంతోషమ్మ, రాములు, నర్సమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.



# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే జీఎంఆర్





**పటాన్ చెరు, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** శ్రీ దేవి శరన్నవరాత్రి దసరా మహోత్సవాలు పురస్కరించుకొని.. సోమవారం పటాన్ చెరు పట్టణం లోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవాలయాన్ని స్థానిక శాసనసభ సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలతో, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యే జిఎంఆర్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మాజీ కార్పొరేటర్ సపాన దేవ్, పటాన్ చెరు సిఐ వినాయక్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ లాలూ నాయక్, రామచంద్రారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత డబ్బుతో బట్టల పంపిణీ



**సదాశివపేట. సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** సదాశివపేట మండలంలోని నిజాంపూర్ గ్రామపంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా వేతనాలు లేని సందర్భంగా దృష్టిలో ఉంచుకొని నిజాంపూర్ మాజీ ఎంపిటిసి సొంత డబ్బుతో పదిమంది పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి సూర మాధవరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు గత మూడు నెలలుగా జీతాలు రాకపోవడం చాలా బాధాకరమని, అందువల్ల తన సొంత డబ్బుతో పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరుణాకర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలు

- అమ్మవారిని దర్శించుకున్న బీఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డీబి నాగభూషణం

**ఆందోల్ సెప్టెంబర్ 29 (సిరిన్యూస్) :**ఆందోల్ నియోజకవర్గం జోగిపేటలో దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పబ్బతి హనుమాన్ మందిరం లో అమ్మవారినీ బిఆర్ఎస్ నాయకులు దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు రంగురంగుల పువ్వులతో అమ్మవారికి అలంకరించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డిబి నాగభూషణం, మల్లికార్జున్, మాజీ ఎంపీపీ రామ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, మహేష్ యాదవ్, రొయ్యల సత్యం, సాయిలు, ఆకుల శంకర్, దిలీప్ జైన్, రమణ, నర్సింలు, జోగినాథ్, ఉత్సవ కమిటీ నిర్వాకులు పురుగు గోపాల్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ హృదయ దినోత్సవం



- బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ
- ప్రతి రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** ప్రపంచ హృదయ దినోత్సవం సందర్భంగా గుండె ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి సంగారెడ్డి బాలాజీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో పోటిరెడ్డి పల్లి చౌరస్తా నుండి సంగారెడ్డి పాత బస్టాండ్ వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది, అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ గుండె ఆరోగ్య పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తూ మనిషి పుట్టినప్పటి నుండి విరామం లేకుండా నిరంతరం పనిచేసే అవయవం గుండె అని, గుండె ను కాపాడుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు. మన వృత్తి జీవనంలో-ముఖ్యంగా పోలీస్ విధుల్లో - పని ఒత్తిడి ఎక్కువ, అనియమిత జీవనశైలి, ఆహారపు అలవాట్లు ఇవన్నీ గుండె సంబంధిత వ్యాధులకు దారితీసే అవకాశాలు ఉంటాయి. అందుకే శారీరక, మానసిక ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించడం అత్యంత అవసరం అని, మనం రోజు వ్యాయామం చేస్తూ ఆరోగ్యంగా ఉండటం నిజమైన సంపద అని ఎస్పీ అన్నారు. సీపీఆర్ పట్లల ప్రజలందరూ అవగాహన కలిగి, అత్యవసర సమయాలలో సరైన పద్ధతిలో సీపీఆర్ చేయడం వలన హార్ట్ ఎటాక్ నుండి బయట పడవచ్చు అన్నారు. సీపీఆర్ గుదయించి సిబ్బందికి కూడా మరింతగా అవగాహన కల్పించడం జరుగుతుందని, అన్నారు. ఆరోగ్యకరమైన హృదయం ఉంటేనే ఆరోగ్యకరమైన జీవితం ఉంటుంది. ఆరోగ్యకరమైన జీవితం ఉంటేనే సంతోషకరమైన కుటుంబం, శక్తివంతమైన సమాజం ఉంటుంది. ఈ కార్యక్రమంలో బాలాజీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్, అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, బాలాజీ హాస్పిటల్ డాక్టర్స్, సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

- ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన జిల్లా ఎస్పీ
- ఫిర్యాది సమస్యలను విని సమస్యల తక్షణ పరిష్కారానికై సూచనలు
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ స్వీకరించారు. పిర్యాది సమస్యలను ఓపికగా విని, సమస్య స్థితి అడిగి తెలుసుకుని, సమస్య జాప్యానికి గల కారణాల గురించి సంబంధిత ఎస్.హెచ్.ఓ లకు ఫోన్ ద్వారా మాట్లాడి.. తగు సలహాలు సూచనలు చేయడం జరిగింది. చట్టాన్ని అమలు పరచడంలో ఎలాంటి అలసత్వం చూపరాదని, సివిల్ తగాదాలకు దూరంగా ఉండాలని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచించడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు స్థానికంగా పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భయంగా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛంధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు మరింత దగ్గరయ్యేలా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ముందు ఉంటుందని, జిల్లా ప్రజలు ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ సూచించడం జరిగింది.

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్యర్వంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు జిల్లాలో 1,88,895 మంది 05 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో ,పట్టణాలలో టాం టామ్ ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోరియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నాగ నిర్మల , కలెక్టర్ కు తెలిపారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు . అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు , సి డి పి ఓ లు అందరూ టీకా శిక్షణలు , పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు . జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు .జిల్లా లోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటు చేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్, ఐఎంఏ, జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాములయ్యే ల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి, డి డబ్ల్యు ఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## దసరా పండగకు కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చెల్లించాలి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ చట్టం వర్తింపజేసి 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు కార్మికులందరికీ బోనస్ చెల్లించాలని కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు మానిక్ డిమాండ్ చేశారు. సోమవారం డిప్యూటీ లేబర్ కమిషనర్ రవీందర్ రెడికి సంగారెడ్డి జిల్లా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో మెమొరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల్లోపనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వాలని 1965 బోనస్ చట్టం ఉన్న అనేక పరిశ్రమల్లో చెల్లించడం లేదని కానీ అనేక పరిశ్రమల్లో బోనస్ కాంట్రాక్టు కార్మికులకు చెల్లించడం లేదని అన్నారు. చట్టం ప్రకారం కనీస బోనస్ 8.33 శాతం ఇవ్వాలని, దానిని 20 శాతం వరకు కార్మికులకు బోనస్ చెల్లించవచ్చని చట్టం చెపుతున్న కార్మికులకు ఇవ్వడం లేదని అన్నారు. జిల్లాలో భారీ మధ్యతర పరిశ్రమలు ఎపిప్టోరియా (అరబిందో), న్యూ ల్యాండ్, ఎంఎస్ఎన్, మైలాన్, గ్లాండ్ ఫార్మా, ఆల్ఫా, కేజేఎస్, రిజ్ ఇండియా, ఆజాది, ఎంటార్ ఇంజనీరింగ్, సెన్నా కోర్, బ్రిలియంట్ ఒప్తమాస్, అంతేయా ఫార్మా, ఎంఆర్ఎఫ్, హెట్రో డ్రగ్స్, లీ ఫార్మా, ఎస్ఎంఎస్, ఏషియన్ పెయింట్ , జెకె పెన్నార్, మొదలగు పరిశ్రమల్లో వందలాది కార్మికులు పనిచేస్తున్నారని కనీస సౌకర్యాలు కల్పించడం లేదని అన్నారు. కనీస వేతనాలు ఇఎస్ఐ పిఎఫ్ ఓటి డబుల్ గ్రాట్యుటీ,ఈయల్స్ వంటి చట్టపరమైన సౌకర్యాలు హక్కులు అమలు చేయడం లేదని అన్నారు. 1965 బోనస్ చట్టం ప్రకారం కార్మికులకు అందరికీ 20 శాతం బోనస్ ఇవ్వాలని, దసరా పండగకు బోనస్ చెల్లించాలని, బోనస్ చెల్లించని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులంతా ఐక్యంగా పోరాడి బోనస్ సాధించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజయ్య, దత్తు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



• ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ దేవాదాయ శాఖ కమిటీ

# నేడు గుమ్మడిదలలో సద్దుల బతుకమ్మ పండుగ

**గుమ్మడిదల, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్)** :మహిళలు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకునే పండుగలలో ముఖ్యమైనది సద్దుల బతుకమ్మ పండుగ. తెలంగాణ సంప్రదాయ ప్రకారం మహిళలు ఆటపాటలతో ఈ పండుగను జరుపు కుంటారు. ఒక లయ బద్ధమైన తెలంగాణ యాసలో పాడే బతుకమ్మ పాటలను ఆలపిస్తూ బతుకమ్మ రూపంలో గౌరమ్మను ఇంట్లో తయారుచేసి ఇంటి నుండి తీసుకొని పోయి. ఒకచోట పెట్టి అందరూ చుట్టూ తిరుగుతూ బతకమ్మ పాటలను ఆలపి స్తుంటారు. అనంతరం బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తారు. ఈలాంటి పండుగలు ముఖ్య ఘట్టమైన సద్దుల బతుకమ్మ పండుగను గుమ్మడిదల పరిసర ప్రాంతాలలో మంగళవారం నాడు నిర్వహి స్తున్నారు. ప్రస్తుతం చెరువులు నిండుకుండలా మారడంతో బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేయు సమయంలో ఏదైనా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ, గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి నేతృత్వంలో స్థానిక పాఠశాల ప్రాంగణం తోపాటు ఎర్ర చెరువును పరిశీలించారు. మున్సిపల్ శాఖ ద్వారా తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. మహిళలు ఆటపాటలతో బతుకమ్మను ఆడేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని దేవాలయ శాఖ కమిటీ ద్వారా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు బాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తులసీదాస్, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు ఆకుల ఆంజనేయులు, కాళకంటి రవీందర్ రెడ్డి, కోశాధికారి పోచుగారి రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నరసింహారావు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నల్లవల్లి, అన్నారంలో బతుకమ్మ పండుగ**

నల్లవల్లి, అన్నారం గ్రామాలలో సోమవారం నాడు సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్స వాల మధ్య జరుపుకున్నారు. ఉదయం నుండి గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది. గత వారం రోజులుగా వర్షాలు కురిడం మూలాన పండుగ ఏవిధంగా జరుగుతుందని ఆందోళన ఉన్నప్పటికీ సోమవారం నాడు ఎండ రావడంతో మహిళలు చక్కటి వస్త్రాలను ధరించి ఆనందోత్సవాల మధ్య బతుకమ్మ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.



# బతుకమ్మ సంబురాల్లో పులిమామిడి మమత



• మహిళలకు ప్రత్యేకమైన పండుగ
• ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన బతుకమ్మ పండుగ
• పులి మామిడి రాజు సతీమణి పులిమామిడి మమత

**సదాశివపేట. సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని 12 వ వార్డు నందు సద్దుల బతుకమ్మను పుర స్కరించుకొని పులిమామిడి మమత తమ వార్డు సభ్యులందరితో కలిసి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపు కున్నారు. ఈ సందర్భంగా పులిమామిడి మమత మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకును నేర్పేదని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అని తెలియజేశారు. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు బతుకమ్మలను పేర్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా జరుపుకుంటామని వారు తెలియ జేశారు. ప్రపంచంలోనే అందులో బతుకమ్మ పండుగ అంటేనే తెలంగాణ గుర్తొచ్చేలా బతుకమ్మ పండుగ ప్రసిద్ధిగాంచడం చాలా సంతోషకర మన్నారు. బతుకమ్మ పండుగ మహిళలకు ప్రత్యేకమైన పండుగ అని తెలిపారు. చివరి రోజున పెద్ద ఎత్తున సద్దులబతుకమ్మలను తయారు చేసి చెరువుల దగ్గరకు తీసుకొని వెళ్లి గౌరమ్మను పసుపుతో తయారుచేసి బతుకమ్మలో అమర్చి బతుకమ్మలను ఆడి తదుపరి, మహిళలందరిని సంతోషంగా, చల్లంగా చూడమని, పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది రమ్మని సంతోషంగా ఆ బతుకమ్మలను చెరువులో నిమర్జనం చేస్తామని పులిమామిడి మమత పత్రికా ముఖంగా తెలియపరిచారు. ఇట్టి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులందరికి వారు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియప రిచారు. ఇట్టి కార్యక్రమంలో తన కుమార్తె పులిమామిడి మాధవి, స్వరూప, అరుణ, తాలెల్మ రాణి, విజయ, వైట్ల అపర్ణ, లక్ష్మి, మొదలగు వారు పాల్గొన్నారు.

# నూతన జిల్లా పాలక వర్గం సర్వసభ్య సమావేశం



**అమీన్ పూర్/పటాన్ చెరు సెప్టెంబర్ 29, (సిరి న్యూస్) :** అమీన్ పూర్ అశోక్ నగర్ పరిధి లోని శ్రీ వెంకట రమణ కాలనీ వెల్ఫేర్ సొసైటీ నూతన జిల్లా పాలకవర్గం ఆదివారం రాత్రి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ నీ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో సభ్యులందరూ కాలనీ ఎగ్జిక్యూటివ్ బాడీని ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారు. అధ్యక్షులుగా పి. బల్వంత్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం. మోహన్, జాయింట్ సెక్రటరీగా దశరథ్ రామ్ రెడ్డి, కోశాధికారిగా దేవదాస్ , ముఖ్య సలహా దారులు సత్య నారాయణ రెడ్డి, సంక్షేమ కార్యదర్శి గా, వెంకటేశం ల ను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అధ్యక్షులుగా ఎన్నుకోబడిన పట్లోల బల్వంత్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఉన్న సమస్యలను ముఖ్యంగా సిసి రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను మెరుగు పరచడం లో తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రధాన కార్యదర్శి మాదోళ్ల మోహన్ మాట్లాడుతూ... కాలనీ లో ఉన్నటువంటి కొత్త మంచి నీటి పైపులను, సీసీ కెమెరాలు, అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.



# గజానన్ న్యూ ఇన్సులేషన్ సర్వీసెస్ జోనల్ కార్యాలయం ప్రారంభం



• ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించిన ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం

**జహీరాబాద్. సెప్టెంబర్.29 (సిరి న్యూస్) :** గజానన్ న్యూ ఇన్సులేషన్ సర్వీసెస్ జోనల్ కార్యాలయంను ప్రారంభించిన ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం..*జాహిరాబాద్ పట్టణంలో ఈ రోజు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ గజానన్ ఇన్సులేషన్ సర్వీసెస్ జోనల్ కార్యాలయం ప్రారంభోత్సవానికి ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మన్ వై.నరోత్తం గారు ముఖ్యఅతిథిగా హాజరు అయి యజమాని సుభాష్ ఆర్ డల్వి గారితో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సేనాపతి డల్వి, ఓం డల్వి,బాలాజీ కన్ హడే, యం.సురేష్,శివకుమార్, శికారి గోపాల్,చల్లా శ్రీనివాస్ రెడ్డి,చెంగల్ జైపాల్, యం. నిఖిల్,పెంటన్న,జి.రాజు, బి.దిలీప్,తదితరులు పాల్గొన్నారు

# గొప్ప మనసున్న ఆటో డ్రైవర్ అన్న



**ఝరాసంగం సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :**తనది గాని సొమ్ము తనకు వద్దనుకుని తన ఆటోలో ఓ వ్యక్తి మరిచి పోయిన డబ్బులతో కూడిన పర్సును తిరిగి ఇచ్చిన ఘటన సోమవారం ఝరాసంగం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. ఝరాసంగం గ్రామానికి చెందిన సంగమేశ్వర్ కొల్లూర్ గ్రామానికి చెందిన రాజ్ కుమార్ ఆటోలో జహీరాబాద్ నుండి ఝరాసంగం వరకు ప్రయాణించాడు. ఈ క్రమంలో ఆటోలో తన పర్సు మర్చి పోయాడు. ఇది గమనించిన ఆటో డ్రైవర్ అందులో 8వేయిల నగదు ఉన్న విషయాన్ని గమనించి స్థానిక పోలీస్టేషన్‌లో పర్సు అప్పగించారు. ఎస్ఐ పాటిల్ క్రాంతికుమార్ పర్సు పోగొట్టుకున్న వ్యక్తిని పిలిచి అప్పగించారు. ఆటో డ్రైవర్ మానవత్వాన్ని మెచ్చుకుని శాలువాతో సన్మానించారు.

# బతుకమ్మ సంబురాల్లో మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్



**అందోల్, సెప్టెంబర్ 29 (సిరిన్యూస్) :** అందోల్ పెద్దచెరువు దగ్గర సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని భవాని నాగరత్నం గౌడ్ ఆందోల్ మహిళ సభ్యులందరితో కలిసి బతుకమ్మ వేడుకలను అంగ రంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భవాని నాగరత్నం గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకును నేర్పేదని, తెలంగాణ సంసృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అని తెలియజేశారు. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు బతుకమ్మలను పేర్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా జరుపుకుంటామని వారు తెలియ జేశారు. చివరి రోజున పెద్ద ఎత్తున సద్దులబతుకమ్మలను తయారు చేసి చెరువుల దగ్గరకు తీసుకొని వెళ్లి గౌరమ్మను పసుపుతో తయారుచేసి బతుకమ్మలో అమర్చి బతుకమ్మలను ఆడి తదుపరి, మహిళలందరిని సంతోషంగా, చల్లంగా చూడమని, పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది రమ్మని సంతోషంగా ఆ బతుకమ్మలను చెరువులో నిమర్జనం చేస్తామని మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్ గౌడ్ తెలియపరిచారు.ఇట్టి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులందరికి వారు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భవాని నాగరత్నం గౌడ్, మున్సిపల్ కమిషనర్ రవీందర్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ వినయ్, మహేందర్, నారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను పరిశీలన



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** సద్దులు బతుకమ్మ వేడుకలో భాగంగా, సంగారెడ్డి పట్టణంలో, మహబూబ్ సాగర్ చెర్వు వద్ద బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని, ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేయడం జరిగిందిని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో, మహబూబ్ సాగర్ చెర్వు వద్ద ఎలాంటి అవాంఛనీయా సంఘటనలు జరగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ పరిశీలించారు.

## నంది కందిలో బతుకమ్మ సంబురాలు



**సదాశివపేట, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** సదాశివపేట మండలంలోని నంది కంది గ్రామంలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. నంది కంది గ్రామంలోని మహిళలు, యువతులు బతుకమ్మ , డీజే పాటలతో కోలాటాలతో బతుకమ్మ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని రకాల పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే ఉన్నది కావున ఈ పండుగ మన తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తించడం చాలా సంతోషకర మన్నారు. ఈ కార్యక్రమంలో నంది కంది గ్రామ పెద్దలు, యువకులు , యువతులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాలసధనంలో బతుకమ్మ సంబరాలు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** సంగారెడ్డి లోని బాలసధనంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆడపిల్లలకు బతుకమ్మ సంబరాలు చేయడం జరిగింది. ఈ బతకమ్మ సంబరాలలో భాగంగా జిల్లా మహిళా సంక్షేమ అధికారిని లలిత కుమారి గారు , డి సి పి ఓ రత్నం, సూపరింటెండెంట్ విజయకుమారి, రజిత, సీనియర్ అసిస్టెంట్ సంజీవ్, హేమంత్, ఎఫ్ ఆర్ ఓ సతీష్ సిబ్బంది పాలొనడం జరిగింది. పిల్లలందరూ కూడా ఆటపాటలతో నృత్యం చేయడం జరిగింది.





**ఆందోల్ సెప్టెంబర్ 29 (సిరిన్యూస్) :** ఆందోల్ మండల్ సాయిబాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు జరుగుతున్నాయి.తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది . తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాలకు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళాలు చిన్నారులు కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు.బతుకమ్మ ఆటపాటలతో సాయిబాన్ పేట గ్రామంలో సందడిగా మారింది. మహిళలు , కోలాటాలతో సాంప్రదాయ వేషధారణలో పెద్ద ఎత్తున బతుకమ్మ పండుగ జరిపారు .

## ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక బతుకమ్మ

- భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల్లో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి





**అమీన్ పూర్, సెప్టెంబర్ 29 (సిరిన్యూస్)** :రామచంద్రాపురం, భారతి నగర్ డివిజన్ పరిధిలోని111 డివిజన్ పరిధిలోని ఆర్.ఆర్. నగర్, ఎల్.ఐ.జి కాలనీ, బొంబాయి కాలనీ, మాక్ సొసైటీ, బి.డి.ఎల్ కాలనీ, అన్నమయ్య ఎంక్లేవ్, ఎంఐజి సర్కిల్ ఆఫీస్, ఎఫ్ పార్క్, ఈ పార్క్, బి పార్క్, తదితర పలు కాలనీలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి సింధు ఆదర్శ్ రెడ్డి హాజరై, స్థానిక మహిళలు, విద్యార్థులు, వృద్ధులతో కలిసి బతుకమ్మ ఆడి మహిళలు జోష్ నింపి పండుగ శోభను మరింత పెంచారు. పాల్గొని అందరితో కలిసి పూలపండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,తెలంగాణ సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అని, సాంప్రదాయాలు, ఆచారాలు మన సంస్కృతిని నిలబెడతాయని అన్నారు. సమాజం సకల వర్గాలు కలిసికట్టుగా బతుకమ్మ ఆడి ఐక్యతకు నిదర్శనం చూపుతున్నాయని ఆమె అభినందించారు.



## ఘనంగా బతుకమ్మ పండుగ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** సంగారెడ్డి పట్టణంలో సోమవారం సద్దుల బతుకమ్మ పండుగ ఘనంగా టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ బతుకమ్మ ఏర్పాట్లలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం బతుకమ్మ పండుగ సందర్భంగా స్థానిక చెరువు కట్టపై 35 ఫీట్ల బతుకమ్మను ప్రత్యేకంగా 3500 కిలోల పుష్పాలతో ఏర్పాటు చేసిన బతుకమ్మ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. టిజిఐఐసి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, జయరెడ్డి జగ్గారెడ్డి నివాసం నుండి రాం మందిర్ చేరుకొని అక్కడినుండి వినాయక్ సాగర్ (చెరువు కట్ట ) బతుకమ్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేకమైన ఏర్పాట్లు భారీ స్థాయిలో విద్యుత్ దీపాలంకరణ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. అంబరాన్ని అంటేలా సంబరాలు జరిగేలా ఏర్పాట్లు చేశారు. సంగారెడ్డిలోని మహిళలు బతుకమ్మలతో చెరువు కట్ట వద్దకు వచ్చి కళాకారుల పాటలు, ఆటలతో అంగరంగ వైభవంగా జరిగే కార్యక్రమాన్ని తిలకించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూన సంతు, కిరణ్ గౌడ్, గంగేరి శ్రీహరి, నాగరాజు, రాజు, బర్దిపురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉస్మాన్ నగర్ లో సద్దుల బతుకమ్మ వేడుకలు

**అమీన్ పూర్, సెప్టెంబర్ 29 (సిరిన్యూస్) :** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ లో సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సశ్యామ్ రావు ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆనంద ఉత్సాహాలతో బతుకునిచ్చే బతుకమ్మ పండుగను ఆటపాటలతో ఉత్సాహంతో ఘనంగా నిర్వహించుకున్నారు, ఈ సందర్భంగా శ్యామ్ రావు మాట్లాడుతూ మహిళలు ఎంతో ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకునే పండుగల్లో బతుకమ్మ పండుగ ముఖ్యమైనది అని, బతుకమ్మ అంటే బతుకును నేర్పేది అని తెలంగాణ సాంస్కృతి ఉట్టిపడేల రంగు రంగుల



పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అనీ బతుకమ్మ అని, తిరొక్క పూలతో తీర్చిదిద్దిన బతుకమ్మలను భక్తిశ్రద్ధలతో పేర్చి గౌరమ్మ పూజలు చేసి ప్రతి మహిళ ఇంటి నుండి బతుకమ్మను తీసుకువచ్చి ఒకచోట ఉంచి మహిళ లందరూ చేరి ఆడి పాడి సందడి చేస్తూ పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది మళ్ళీ రమ్మని సంతోషంగ బతుకమ్మలను చెరువులో నిమజ్జనం చేస్తామని తెలిపారు, ఇట్టి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులకు నగదు బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్సశ్యామ్ రావు, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి గ్రామ మహిళలు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బతుకమ్మా ఎత్తిన డాకూర్ మాజీ సర్పంచ్

**అందోల్ , సెప్టెంబర్ 29 (సిరిన్యూస్) :** అందోల్ మండల్ డాకూర్ గ్రామం లో సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని పూజ రమేష్ గౌడ్ డాకూర్ మహిళ సభ్యు లందరితో కలిసి బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూజ రమేష్ గౌడ్ మాట్లాడుతూ బతుకమ్మ అంటే బతుకును నేర్పేదని, తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా రంగు రంగుల పూలను ఒకే దగ్గర చేర్చి తయారు చేసే పూల పండుగ అని తెలియ జేశారు. దసరా నవరాత్రులలో భాగంగా తొమ్మిది రోజులు బతుకమ్మలను పేర్చి మహిళలందరూ కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటపాటలతో, కోలాటాలతో బతుకమ్మ సంబురాలను కన్నుల పండుగగా జరుపుకుంటామని వారు తెలియ జేశారు. చివరి రోజున పెద్ద ఎత్తున సద్దులబతుకమ్మలను తయారు చేసి చెరువుల దగ్గరకు తీసుకొని వెళ్లి గౌరమ్మను పసుపుతో తయారుచేసి బతుకమ్మలో అమర్చి బతుకమ్మలను ఆడి తదుపరి, మ హిళ ల ంద రిని సంతోషంగా, చల్లంగా చూడమని, పోయిరా బతుకమ్మ పోయిరా అంటూ మళ్ళీ వచ్చే ఏడాది రమ్మని సంతోషంగా ఆ బతుకమ్మలను చెరువులో నిమర్జనం చేస్తామని మాజీ సర్పంచ్ కలాలి పూజ రమేష్ గౌడ్ .ఇట్టి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఆడపడుచులందరికి వారు బతుకమ్మ శుభాకాంక్షలు తెలియపరిచారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూజ రమేష్ గౌడ్ పాల్గొన్నారు.



## పాల పిట్టను పట్టుకోవడం, బంధించడం నేరం

- నిబంధనలు ఉల్లంఘిస్తే 3 ఏళ్ళ జైలు, లక్ష రూపాయల జరిమానా
- సంగారెడ్డి జిల్లా అటవీశాఖాధికారి సి. శ్రీధర్ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** వర్షపాతం అంతగా ఉండని మెట్ట ప్రాంతాలు, గడ్డి మైదానాలు, బీడు భూములు, చిట్టడవుల వంటి బహిరంగ ప్రదేశాలు పాలపిట్టకు ఆవాసాలు. చిన్నపాటి క్రిమికీటకాలు, సరీసృపాలు, ఉభయ చరాలను అవి ఆహారంగా తీసుకుంటాయి. పాలపిట్టలు రైతు నేస్తాలు. పంటలనావరించే కీటకాలు తింటాది. సహజ ఆవరణ వ్యవస్థ నాశనం కావడం వలన పాలపిట్ట మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ఒక్కప్పుడు ఎక్కడ పడితే అక్కడ కనిపించే పాలపిట్టలు, ఇప్పుడు వెతికినా కనపడటం లేదు దాంతో దసరా పండగ సందర్భంలో పాలపిట్టలను బంధించి, పంజరంలో ఉంచి జనాలకు చూపిస్తున్నారు అది అత్యంత అమాన నీయము, శాస్త్రవిరుద్ధము, చట్టవిరుద్ధము. వన్యప్రాణి సంరక్షణ చట్టము 1972 ప్రకారము పాలపిట్టలు పట్టుకోవడము, బంధించడము, ప్రదర్శించడము, నేరము వాటిని ఉల్లంఘించిన వారికి మూడేళ్ళ వరకు జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా లేదా రెండింటిని విధిస్తారు. ఆదే నేరానికి రెండవసారి పాల్పడితే మూడు నుండి పదేళ్ళ వరకు జైలు శిక్ష, లక్ష రూపాయలకు తగ్గకుండా జరిమానా వేస్తారు. ఇట్టి నేరాన్ని ప్రోత్సహించే వారు కూడా శిక్షార్హులే. కావున ప్రజలందరికి తెలియచేయునది ఏమనగా సాలపిట్టను బందించడం, బందించిన వారిని గాని అట్టి చర్యను ప్రోత్సహించడం, చేసినవారు కూడా శిక్షార్హులే కావున అట్టి చర్యలకు పాల్పడ వద్దని సంగారెడ్డి జిల్లా అటవీశాఖాధికారి సి.శ్రీధర్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# శరన్నవరాత్రులు

- ఒక్కో రోజు ఒక్కో దేవతగా దుర్గామాత



**గుమ్మడిదల, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** అత్యంత ప్రధాన పండుగలు విజయ దశమి ఒకటి. దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారు. విజయ దశమి, దసరాగా నిలబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాతులు దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజిస్తారు. అన్ని దేవాలయాలలో ఈ పూజలను జరుపుకుంటారు. శరన్నవ రాత్రులలో దసరా రోజులలో అమ్మవారికి ఒక్కొక్క రోజు ఒక్కొక్క రూపంలో అలంకరించి పూజిస్తారు. నవరాత్రులలో దేవిని పూజిస్తే 10 జన్మల పాపాలు తొలగిపో తాయని ప్రగాఢ నమ్మకం కలుగుతుంది. శరన్నవరాత్రులలో నవదుర్గల అలంకరణలో అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఒక్కొక్క రోజుల్లో ఒక్కొక్క అవతారంలో యుద్ధం చేసి విజయదశమి రోజున సమరించాలని పురాణాలు చెబుతున్నాయి. అందుకే అమ్మవారు ఒక్కొక్క రోజు ఒక్కొక్క అలంకరణ చొప్పున భక్తులకు దర్శనమిస్తుంది.

**దుర్గమ్మ మండపం వద్ద అన్నదాన కార్యక్రమం**

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మున్సిపాలిటీ కేంద్రమైన గుమ్మడిదలలోని శివాలయంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద భక్తుల ఆర్థిక సహాయంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, కాలకంటి రవీందర్ రెడ్డి,ఆకుల ఆంజనేయులు,ఉదయ్ కుమార్ తులసీదాస్, ఆకుల సత్యనారాయణ, పోచు గారి రవీందర్ రెడ్డి, పోర్సుగారి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహా సరస్వతి దేవిగా చండీ కాంబ అమ్మవారు దర్శనం



**ఝరాసంగం సెప్టెంబర్ 29 ( సిరి న్యూస్) :** ఝరాసంగం మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామ శివారులోని రేవన సిద్దేశ్వర ఆలయంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం చండికాంబ అమ్మవారు మహా సరస్వతి దేవి అలంకరణ రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ నిర్వాహకులు మాతృశ్రీ మఠం శివలీలమ్మ తెలిపారు. ఈ పూజ కార్యక్రమంలో చుట్టు ప్రక్కల గ్రామాల భక్తులు పాల్గొన్నారు.వారికి ఆలయ అర్చకులు రేవన సిద్దయ్య స్వామి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# వైభవంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**మెదక్ సెప్టెంబర్ 29 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లా కేంద్రంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి.ఆలయాలు,మండపాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి.వివిధ మండపాల్లో ప్రతిష్టించిన దుర్గామాతకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు, కుంకుమార్చన కార్యక్రమాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని శ్రీవేణుగోపాల స్వామి దేవాలయం ప్రాంగణంలో వేణుగోపాల స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 28వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారు సోమవారం శ్రీ సరస్వతి దేవిగా ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు,అభిషేకాలు నిర్వహించారు.అనంతరం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేణు గోపాలస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు,స్వాములు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.









# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- భక్తి పారవశ్యంలో మునిగి బతుకమ్మ ఆడిన మహిళలు
- శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

**నార్సింగి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** మండల వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలు ఎంగిలి పూల బతుకమ్మ తో మొదలయి సోమవారం సద్దుల బతుకమ్మ తో ముగిసాయి. బతుకమ్మ పండుగ అంటే మహిళలందరూ సంతోషంగా, ప్రకృతితో మమేకమై జరుపుకునే అద్భుతమైన పండుగ బతుకమ్మ పండుగ. ఒక్క తెలంగాణ రాష్ట్రం లోనే పువ్వులను పూజించే ఆచారాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగను జరుపు కుంటారు. హిందూ పంచాంగం ప్రకారం, ప్రతి సంవత్సరం అశ్వీయుజ మాసంలో శుద్ధ పాడ్యమికి ముందు వచ్చే అమావాస్య తిథి నుంచి ఎంగిలి పూల బతుకమ్మ తో ఈ పండుగ ప్రారంభం అయి సద్దుల బతుకమ్మ తో ముగుస్తుంది. పంట పొలాల నుండి గునుగు పువ్వు, తంగేడు పువ్వు ఇలా రకరకాల రంగు రంగుల పువ్వులతో బతుకమ్మను పేరుస్తారు, బతుకమ్మ వేడుకల్లో మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ, రెండవ రోజు అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాల్గవ రోజు నానే బియ్యం బతుకమ్మ, ఐదవ రోజున అట్ల బతుకమ్మ, ఆరవ రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేప కాయల బతుకమ్మ, ఎనిమిదవ రోజున వెన్నముద్దల బతుకమ్మ, ఇక చివరి రోజు అయిన తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మతో ఈ పండుగ ముగుస్తుంది. సద్దుల బతుకమ్మ లో సాధారణ రోజుల కంటే ఎక్కువ మంది బతుకమ్మ తయారు చేసి నీళ్లలో నిమజ్జనం చేస్తారు. దసరా నవరాత్రులను పురస్కరించుకుని జరిగే తొమ్మిది రోజుల బతుకమ్మ ఉత్సవాలు సోమవారం సద్దుల బతుకమ్మ తో ముగియగా మండల వ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ఆయా గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. నార్సింగి పట్టణ కేంద్రం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆనవాయితీ ప్రకారం బతుకమ్మలను డప్పు చప్పుళ్ళతో బతుకమ్మలను ఎదుర్కోలు పలుకుతూ ఇళ్ల నుండి తెచ్చి అంగడి వీధి లోని మధ్య రంగం వద్ద ఉంచారు. బతుకమ్మ పాటలు డీజే లో మోగుతుండ గా మహిళలు భక్తి లో మైమరచిపోయి బతుకమ్మ ఆడారు. అనంతరం మహిళలు ఆయా గ్రామాల చెరువులలో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. మండలం లో ఎటు చూసినా ఆడపడుచులు రంగు రంగుల పట్టు చీరలు కట్టుకొని, తల పై వివిధ రంగుల, రకాల పూల బతుకమ్మ లతో భూమి పై సుందరవణం ను తలపిస్తూ చూపరులను ఎంతో ఆహ్లాదంగా కనిపించింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ యెన్నం రాజేందర్, మాజీ యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు అంచనూరి రాజేష్ మండల ప్రజలకు సద్దుల బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# తీరొక్క పువ్వులతో... తీరైన బతుకమ్మ



- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- ప్రదాయ దుస్తులతో మహిళల బతుకమ్మ ఆట
- పండగకి కానరాణి తంగేడు గునుగా పువ్వు
- పూల పండగకి కొండెక్కిన పువ్వుల ధర
- నిండుకుండలా చెరువులు
- సందడి చేసిన ప్రజలు
- మంగళ బుధవారాల్లో మిగితా గ్రామాలలో

**కౌడిపల్లి సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని వెల్మకన్న ,కొట్టాల లింగంపల్లి కంచనపల్లి,భుర్గుగడ్డ ,పాంపల్లి,సదాశివపల్లి, భుజరం పేట, కుకుట్లపల్లి,మూట్రాజ్ పల్లి , రాజీ పేట,వెంక టాపూర్ ఆర్ , తునికి , వెంకట్రావు పెట్, తో పాటు వివిధ గ్రామాలలో సోమవారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండే గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకల హడావిడి కనిపించింది తీరొక్క పువ్వులతో అందంగా అలంకరించిన బతుకమ్మలను సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు గ్రామంలోని ప్రధాన వీధుల్లో బతుకమ్మ ఘాట్ల వద్ద బతుకమ్మ లను పెట్టి బతుకమ్మ ఆటలు ఆడారు. యువతి యువతులు కోలాటం ఆటలతో సందడి చేశారు. అనంతరం గ్రామ చెరువులో నిమజ్జనం చేశారు. అయితే ఈ ఏడు బతుకమ్మ పండుగకి తంగేడు గుణగపువ్వు దీంతో బంతి పువ్వులు ఇతర పువ్వులకి ధరలకు రెక్కలు వచ్చాయి సామాన్యుడికి అందుబాటు లేకుండా పోయింది. కొందరు కాగితం బతుకమ్మని ఆధారపడ్డారు దానికి 400 నుండి 1500 వరకు ధర పలికింది.. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు మహిళలు యువకులు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

**కొల్చారం సెప్టెంబర్ 29 ( సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని పలు గ్రామాలలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు సోమవారం నాడు మండల పరిధిలోని వరిగుంతం రంగంపేట పైసర చిన్నా ఘనాపూర్ తదితర గ్రామాలలో సద్దుల బతుకమ్మ పండగను మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు పూలను పూజించే మన సంప్రదాయం బతుకమ్మ పండగను అంగరంగ వైభవంగా తయారుచేసి హాయ్ ఆ గ్రామాల లో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో మా



బతుకు మారాలి ఉయ్యాలో సమృద్ధిగా కురిసిన వర్షాలతో పాడిపంటలు కొంతమేరకు పండినప్పటికీ ఈసారి అత్యధిక వర్షపాతం నమోదు కావడంతో మండల వ్యాప్తంగా బాగానే నష్టం జరిగింది అయినప్పటికీ అన్ని గ్రామాలలో ఆడపడుచులు గ్రామ ప్రజలు బతుకమ్మ పండుగను అత్యంత వైభవంగా జరుపుకున్నారు వరిగుంతం గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ బతుకమ్మ పండుగ వేడుకల్లో ప్రజలతో కలిసి బతుకమ్మ ఆటపాట పాడారు మండల ప్రజలు గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలను నిర్వహించి బతుకమ్మ గంగమ్మ ఒడికి చేర్చారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు గ్రామ ప్రజలు అఖిలపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

- వెల్దుర్తి మండల మహిళలు, ఆడపడు చులకు బతుకమ్మ శుభాకాంక్షలు

**వెల్దుర్తి, సెప్టెంబర్ 29 ( సిరి న్యూస్) :** తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే సద్దుల బతుకమ్మ వేడుకలు చివరి రోజు సోమవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి... మహిళలంతా ఒకే చోట చేరి ఆడుతూ పాడుతూ సంబరాలు చేసుకున్నారు... మహిళలంతా తిరొక్క పువ్వులతో భక్తిశ్రద్ధలతో బతు కమ్మలను పేర్చారు... పెద్ద ఎత్తున మహిళలు బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలో అంటూ ఆడుతూ పాటలు పాడారు.... వెల్దుర్తి పట్టణంలోని ఆర్యవైశ్య భవన్ లో.... పాతవాడలోని శివాలయం వద్ద.... శ్రీ విఠలేశ్వర దేవాలయం వద్ద... హనుమాన్ ఆలయం వద్ద అంబేద్కర్ చౌరస్తా,లో నాయకులు అయ్యప్ప గారి శ్రీనివాస్, అశోక్ రెడ్డి, కిషోర్ చారి,లు లైటింగ్, అలాగే సౌండ్ బాక్స్లు ఏర్పాటు చేసి బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వెల్దుర్తి మండలంలోని కొన్ని గ్రామాల్లోనూ సద్దుల బతుకమ్మ వేడుకలను మహిళలు ఘనంగా జరుపుకున్నారు.... వెల్దుర్తిప ట్టణంలో స్థానిక కుడి చెరువులో బతుకమ్మలను మహిళలు నిమజ్జనం చేశారు.... స్థానిక కుడి చెరువు వద్ద బతుకమ్మల నిమజ్జనం కోసం ఏ లాంటి ఇబ్బందులు లేకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ సెక్రెటరీ బలరామిరెడ్డి,లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు ఇతరత్రా ఏర్పాట్లు చేయడం జరిగింది.. కుడి చెరువు వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక , ఎస్సై రాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ...పెద్ద ఎత్తున పోలీసులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మహిళలు అలాగే గ్రామానికి చెందిన ఆడపడుచులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ



- నర్సాపురంలో బతుకమ్మ సంబరాలు
- వాడ వాడలో బతుకమ్మ ఆటలు పాటలు

**నర్సాపూర్ ,సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** తెలంగాణలో మహిళలకు పిల్లలకు బతుకమ్మ పండుగ పెద్ద పండగ గా చెప్పవచ్చు.ఆనాటి కాలం నుండి బతుకమ్మ పండుగను సాంస్కృతి సాంప్ర దాయాలతో భావితరాలకు అందిస్తున్నా రు బతుకమ్మ సంబరాలలో భాగంగా సోమవారం నర్సాపూర్ పట్టణంలో చిల్డ్రన్ పార్క్ , శివాలయం రాయ రావు చెరువు దగ్గర సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి పట్టణ మహిళలు రంగు రంగు పూలతో బతుకమ్మగా అలంకరించి గౌరీ దేవతను పూజించి ఒకరి ఒకరు పసుపు బొట్టు ఇస్తూ గౌరవిం చుకుంటూ తెలంగాణ సాం స్కృతి సాంప్రదాయాలు ఉట్టి పట్టేలా వస్త్రాలతో అందంగా అలంకరించుకొని పట్టణ మహిళలు పెద్దలు పిల్లలు బతు కమ్మ ఆటలతో పాటలతో బతుకమ్మ వేడు కలలో ఆనందంగా జరుపుకున్నారు ఈ బతుకమ్మ వేడుకలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ సుహాసిని రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ బీజెపి రాష్ట్ర నాయకుడు రఘువీరారెడ్డి సొసైటీ చైర్మన్ రాజు యాదవ్ మాజీ కౌన్సిలర్లు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## గురుస్వామి దంపతుల పెద్ద బతుకమ్మ



**మనోహరాబాద్, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** సద్దుల బతుకమ్మను పురస్కరిం చుకొని మండలంలోని కాళ్లకల్ గ్రామంలో అయ్యప్ప స్వామి జగ్గ ప్రభాకర్ గౌడ్ గురు స్వామి దంపతులు తీరొక్క పూలతో భారీగా పెద్ద బతుకమ్మను తయారు చేశారు. ఇదిలా ఉండగా మండల వ్యాప్తంగా సోమవారం మహిళలు సద్దుల బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. ఉదయమే మహిళలు ఉపవాస దీక్షలు పట్టి రంగురంగుల పూలతో పెద్ద బతుకమ్మలను, తయారుచేసి గౌరమ్మనలు తయారుచేసి పూజలు చేసి పలు వాడల్లో ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. అక్కడక్కడ డిజె సౌండ్లు ఏర్పాటు చేసి కోలాటాలు, దాండియా, బతుకమ్మ పాటల తో సంబరాలు నిర్వహించు కున్నారు. అనంతరం స్థానిక చెరువులలో నిమజ్జనం చేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ

**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** తెలంగాణ మహిళలలు ఉత్సాహంగా జరుపుకునే మన తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ పండుగ చిన్న శంకరంపేట మండలంలోని చిన్న శంకరంపేట, మల్లుపల్లి, ఆయా గ్రామాల్లో ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ప్రకృతి ఒడిలో పూసినటువంటి పువ్వులు గుణకపువ్వు, తంగేడు పువ్వు, బంతిపూలు, పార్వతి పూలు మొదలైన పూలు తెచ్చి ఉపవాసంతో బతుకమ్మను పేర్చి అమ్మవారికి నైవేద్యాలు చేసుకొని గల్లీలో బతుకమ్మ కోలాటలు ఆడి ఆటపా టలతో గౌరమ్మ పసుపు బొట్టులు ఇచ్చుకొని సద్దల బతుకమ్మ పండుగ సంబరాలు నిర్వహించి అనంతరం చెరువులో నిమర్జనం చేశారు.



# 30 మంది వృద్ధులకు కొత్త బట్టల పంపిణీ

- పదవి ఉన్నా లేకున్నా ప్రజాసేవే ఆయన లక్ష్యం



**వెల్దుర్తి సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** ఎవరూ లేని వృద్ధుల బాధలను చెప్పలేం. వెల్దుర్తి మండలం లోని మానేపల్లి గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతిరోజు నరేందర్ రెడ్డి సమ యానికి 30 మంది వృద్ధులకు నిత్య అన్న దాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రోజూ గ్రామంలో ఎవరూ లేని, కుటుంబ ఆదరణకు నోచుకోని సుమారు 30 మంది వృద్ధులకు స్వయంగా తన ఇంట్లోనే భోజనం ఏర్పాటు చేయడం మొదలుపెట్టారు. కుల మతాల పట్టింపులు లేకుండా అవసరమైన వారంద రికీ భోజనాలు అందిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గ్రామంలోని 30 మంది వృద్ధులకు బతుకమ్మ పండుగ సందర్భంగా కొత్త బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వృద్ధులకు, ఆర్థికంగా వెనకబడిన వారికి సేవ చేయాలనే ఆశయంతో సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. దీంట్లో ఎటువంటి రాజకీయ ఉద్దేశం లేదని, ఆయన తెలిపారు. ఇంకా మునుముందు ఇటువంటి కార్యక్రమాలు నిరుపేదలకు చేస్తానని, ఆయన మీడియాతో తెలపారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారు బైకు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



**చిన్నశంకరంపేట, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** చిన్న శంకరంపేట మండలంలోని అంబాజీపేట బస్టాండ్ ప్రాంగణంలో చేగుంట మెదక్ రహదారిపై కారు బైక్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి శాలిపేట గ్రామానికి చెందినటువంటి బుస్స రమేష్ వయసు 45 సంవత్సరాలు చేగుంట నుండి మెదక్ వెళ్తుండగా మెదక్ నుండి చేగుంట వైపు ఎదురుగా వస్తున్న కారు అంబాజీపేట గ్రామం వద్ద ఢీకొనడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి అనంతరం అతనిని ఆటో లో మెదక్ ఆస్పత్రికి తరలించడం జరిగింది..

# ప్రతీ రైతుకు నాణ్యమైన విత్తనం

- నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం
- శాస్త్రవేత్త శ్వేత

**నార్సింగి, సెప్టెంబర్ 29 (సిరి న్యూస్) :** జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త శ్వేత మండల పరిధి లోని పలు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్వేత మాట్లాడుతూ "క్వాలిటీ సీడ్ ఇన్ ఎవ్రీ విలేజ్" పథకం ద్వారా ప్రతీ గ్రామ రైతులకు నాణ్యమైన విత్తనాలు అందిస్తామని తెలిపారు. రైతులు పండిస్తున్న ఎంటీయూ 1010 రకమైన పంట పొలాలను పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటన సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికా రిని విజృంభణ, శేరిపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని దివ్య, రైతులు పాల్గొన్నారు.



# అమ్మవారి సన్నిధిలో అన్నదానం



**కొల్చారం సెప్టెంబర్ 29 (సిరి న్యూస్):** దేవి నవరాత్రులను పురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారం లోని స్థానిక శివాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం వద్ద శ్రీ దుర్గా భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు అంగరంగ వైభవంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు గంగసాని రాజిరెడ్డి జూలకంటి కండక్టర్ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో అన్నదాన విచారణ కార్యక్రమం ఉష కమిటీ దాతల సహకారంతో ఘనంగా నిర్వహించారు సరస్వతి దేవి అవతారంలో అమ్మవారు దర్శనం ఇవ్వడంతో సాయంకాలం ప్రత్యేక పూజలు నిర్వహిం చరు భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పాల్వంచ రాజేందర్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన వితరణ కార్యక్రమం లో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చెన్నయ్య దుర్గాప్రసాద్ గౌడ్ కుమ్మరి నాగరాజు ముత్యం రఘు కదిల భాస్కర్ అనిల్ కుమార్ తిమ్మన గారి ఆంజనేయులు సిద్ధన్న చోరీ గారి చిన్న రాములు దేవన్న గారి ప్రశాంత్ కొజ్జా సంపత్ అశోక్ గౌడ్ శివకుమార్ గౌడ్ తమ్మలి అనంతరాజు అయ్యాం యాదయ్య మహిళా భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.